మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై సమీక్ష

**జిల్లా కలెక్టర్లతో విద్యుత్ శాఖ పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వీడియో కాన్ఫరెన్స్**

**గద్వాల టౌన్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాదు నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రామ పంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు , ఉన్నత విద్యాసంస్థల భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ తో పాటు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్ ను తిలకిస్తున్న కలెక్టర్ సంతోష్

## మంత్రిని కలిసిన
# భూ నిర్వాసితులు



భూ నిర్వాసితులతో మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి

**దామరగిద్ద, ఆగస్టు 9 ప్రభాతవార్త :** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్ట్‌లో భాగంగా భూములు కోల్పోతున్న కానుకుర్తి గ్రామ భూ నిర్వాసితులు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంత్రి వాకిటి శ్రీహరిని కలిశారు. ఈ సందర్భంగా రైతులకు న్యాయం చేయాలని, అలాగే భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు పరిహారం పెంచి ఇవ్వాలని ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని భూ నిర్వాసితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో భూ నిర్వాసితుల గౌరవాధ్యక్షులు వెంకటరామిరెడ్డి, జిల్లా నాయకులు గోపాల్,మాజీ సర్పంచ్ శీలం బసి రెడ్డి, మాజీ సర్పంచ్ సుభాష్, జోషి, కానుకుర్తి భూ నిర్వాసితుల గ్రామ అధ్యక్షులు గడ్డమీది శ్రీనివాస్, కార్యదర్శి మొగులప్ప, మాజీ ఉప సర్పంచ్ హనుమయ్య గౌడ్, సాబప్ప,శీలం నర్సి రెడ్డి,హెల్పరు నర్సి రెడ్డి, సురేష్, గడ్డమీది మాహిపాల్, నాగారాజ్,భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణ కళ
# సాకారమైన వేళ
### ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



గృహ ప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 9 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఎంతోమంది పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలని అందించింది. అందులో భాగంగానే తిమ్మాజీపేట మండలం ఇప్పలపల్లి గ్రామంలో రేణుక అనే మహిళ గుడిసెలో జీవనం కొనసాగిస్తుండగా ఆమె కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి ఇందిరమ్మ ఇంటి పట్టాను అందించింది. అతి త్వరగా వాళ్ల ఇల్లు నిర్మించుకొని నాగర్‌కర్నూల్ జిల్లాలోనే మొదటి ఇందిరమ్మ గృహ నిర్మాణం చేపట్టి గృహ ప్రవేశానికి ఎమ్మెల్యేరాజేష్ రెడ్డిని ఆహ్వానించుకొని గృహప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి లబ్ధిదారురాలు రేణుక మాట్లాడుతూ ఎన్నో ఏండ్లు గుడిసెలో జీవనం కొనసాగించానని, నేడు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి దయతో తమకు ఇల్లు మంజూరై గృహప్రవేశం కూడా నిర్వహించుకున్నామని ఎంతో ఆనందంగా ఉందని, ఈ పథకం వల్ల తమలాంటి ఎంతోమంది నిరుపేదలకు ఇండ్లు మంజూరు అవుతున్నాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తపల్లి వినోద్ కుమార్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధిపై యువత
# దృష్టి సారించాలి :ఎమ్మెల్యే



షాప్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

**ఉప్పునుంతల, ఆగస్టు 9 ప్రభాతవార్త :** స్వయం ఉపాధి ఎంచుకొని ఆదాయ వనరుల పట్ల యువత దృష్టి సారించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సూచించారు. మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన శివ అనే యువకుడు హైదరాబాద్, శ్రీశైలం ప్రధాన రహదారిలోని వెల్టూరు స్టేజి సమీపంలో వెల్డింగ్ షాప్‌ను అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సూచిస్తూ ఇలాంటి ఇండస్ట్రీ అభివృద్ధి కోసం తమవంతు కృషి చేస్తానని యువకులు తప్పుడు నిర్ణయాలు తీసుకోకుండా ఉపాధి వనరులు పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ గ గోపిరెడ్డి, అనురాధ, రఘుపతి రెడ్డి, గోపిరెడ్డి వెంకటరెడ్డి, కొరటికల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటయ్య, కాంగ్రెస్ యువ నాయకులు ఎస్సీ సెల్ నాయకులు గుద్దటి బాలరాజు, స్థానికులు పాల్గొన్నారు.



జడ్చర్ల ప్రధాన రహదారిపై భారీగాచేరిన వర్షపు నీరు (ఫైల్)

## సగటుకు మించి..
# వర్షాపాతం

- నాలుగు జిల్లాల్లో అత్యధికం వర్షాపాతం నమోదు
- నాగర్‌కర్నూల్‌లో 41శాతం అధికం
- అలుగులు పారుతున్న చెరువులు,కుంటలు
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

**సగటు కంటే అత్యధిక వర్షం నమోదైన జిల్లాలు**

| జిల్లా | అధికం(శాతం) |
| --- | --- |
| మహబూబ్‌నగర్ | 39.0 |
| నాగర్‌కర్నూల్ | 41.0 |
| నారాయణపేట | 24.0 |
| వనపర్తి | 24.0 |

**మండలాల వారీగా శనివారం నమోదైన వర్షపాతం**

| మండలం | వర్షం(మి.మీ.) |
| --- | --- |
| గోపాల్‌పేట | 96.2 |
| మక్తల్ | 81.5 |
| మాగనూరు | 71.6 |
| ఊట్కూర్ | 58.3 |
| రేవల్లి | 66.7 |
| వీపనగండ్ల | 60.0 |
| ఎర్రవల్లి | 65.4 |
| ఇటిక్యాల | 59.6 |
| గద్వాల | 57.9 |
| అయిజ | 56.3 |
| గట్టు | 52.2 |
| హన్వాడ | 32.9 |



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 9,ప్రభాతవార్త:** ఈ యేడాది వర్షాలు కావాల్సినంత కురిసినట్లు అధికారులు చెబుతున్నారు. గత మూడు రోజులుగా భారీ వర్షాలు నమోదవుతున్నాయి. దీంతో జడ్చర్ల పట్టణం జలదిగ్భంధంలో ఉండిపోయింది. నాగర్‌కర్నూల్,వనపర్తి,గద్వాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అధికారులను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఈ ఏడాది సగటు కంటే వర్షపాతం అత్యధికంగా నమోదయింది. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని గద్వాల జిల్లా తప్ప మిగతా నాలుగు జిల్లాల్లో సగటు కంటే అత్యధిక వర్షపాతం నమోదయింది. ఏడాది వర్షాకాలం ప్రారంభం జూన్ 1 నుంచి జూన్ 9 శనివారం వరకు నమోదైన లెక్కల ప్రకారం వర్షపాతం అత్యధికంగా కురిసిందని అధికారులు చెబుతున్నారు. ఉమ్మడి పాలమూరులోని నాగర్ కర్నూల్ జిల్లాలో 275 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా శనివారం వరకు 384 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో 41శాతం అత్యధికంగా వర్షాపాతం కురిసినట్లు అధికారుల లెక్కల ద్వారా తెలుస్తున్నది. రెండో స్థానంలో మహబూబ్నగర్ జిల్లాలో 39శాతం అత్యధిక వర్షపాతం నమోదయింది. వర్షాలు పడుతుండడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి

**ఆర్ఓఎఫ్ఆర్ భూముల వివరాలు పంపండి**
**గ్రామపంచాయతీ అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్‌లు**
**సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు**
**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన జిల్లా కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 9 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సిఎండి., ఎస్‌పిడిసిఎల్ సిఎండి, సింగరేణి కాలరీస్ సిఎండిలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజులలోగా సమర్పించాలని తెలిపారు. జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ క్యాంపు ఆఫీస్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఖాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిజెపిలో చేరనున్న గువ్వల



**వంగూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ ఉద్యమ నాయకుడు గువ్వల బాలరాజు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం విధితమే. ఆదివారం ఉదయం 10 గంటలకు బిజెపిలో చేరనున్నారు. శుక్రవారం రాష్ట్ర బిజెపి ఆది నాయకత్వంతో చర్చలు కొనసాగించి ముహూర్తం ఖరారు చేసుకున్నరు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కమలంలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. గువ్వల బాలరాజు బిజెపిలో చేరడంతో నల్లమల ప్రాంతంలో బిజెపి బలోపేతమై జరగనున్న స్థానిక ఎన్నికలలో మంచిపట్టు సాధించేందుకు అవకాశం కనిపిస్తుంది. గువ్వల బాలరాజు బిజెపిలో చేరనున్న విషయం తెలవడంతో బిజెపి కార్యకర్తలు నాయకులు మాకు దమ్మున్న లీడర్ వస్తున్నాడని ధీమా వ్యక్తం చేస్తున్నారు. గువ్వల బాలరాజు ఒంటరివాడు కాదు మేము అండగా ఉన్నామని నిరూపించుకునేందుకు నల్లమల్ల ప్రాంత బీజేపీ నాయకులు సిద్ధమవుతున్నారు.



జడ్చర్ల బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

4

## రాఖీ రద్దీ..

- పట్టణాల నుంచి పల్లెలకు..
- రెండు రోజుల సెలవు దినం కావడంతో సొంతూళ్లకు..
- ఉమ్మడి జిల్లాకు 180 స్పెషల్ బస్సులు

## నీట మునిగిన పంటలు

**కోతకు గురైన గొలుసుకట్టు కాలువ..**
**ఆవేదన చెందుతున్న అన్నదాతలు**



**చిన్నచింతకుంట,ఆగస్టు9 ప్రభాతవార్త :** అకాల ముసురు వర్షాల కారణంగా కాలువలు నిండుకుని పారుతున్నాయి. మండల కేంద్రంలోని ఊర చెరువు నిండి మద్దూర్ చెరువుకు వెళ్లే గొలుసుకట్టు కాలువ నీటి ఉధృతికి తెగిపోయింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు పత్తి పంటలు నీటి మునిగి తీవ్ర నష్టాన్ని కలిగి స్తున్నాయని రైతన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. మండల కేంద్రం లోని కుమ్మరి చంద్రన్న సమీపంలోని గొలుసుకట్టు కాలువ నీటి ప్రవాహానికి కోతకు గురై లోతట్టులో ఉన్న వరి నారుమడి వేసుకోగా అట్టి వరి పైరు నీటిలో మునిగిపోయింది. వేల రూపాయలు ఖర్చు చేసి పంటలు సాగు చేసుకున్నా అకాల వర్షాల రూపంలో నీటి ఉధృతి కారణంగా కాలువలు తెగి తమ పంటలు మునిగిపోయి తీవ్ర నష్టమయ్యామని రైతన్నలు గోడు వెళ్ళబోసుకున్నారు .ప్రతి ఏటా వర్షాల కారణంగా గొలుసు కట్ట కాలువలు కోతకు గురవుతు న్న తూతూ మంత్రంగా మట్టి వేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. గొలుసుకట్టు కాలువల్లో ముళ్ల పొదలు పెరిగి వరద నీరు ముందుకు సాగకపోవడంతో కాలువలు కోతకు గురవుతున్నాయని రైతులు తెలుపుతున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు గొలుసుకట్టు కాలువలోన ముళ్ళ, పిచ్చి మొక్కలను తొలగించి గొలుసుకట్టు కాల్వలను పకడ్బందీగా మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# మా ప్లాట్లు మాకు ఇప్పించండి

**హైకోర్టును ఆశ్రయించిన కౌకుంట్లకు చెందిన ప్లాట్ల పట్టాదారులు**



మాట్లాడుతున్న ప్లాట్ల పట్టాదారులు, ప్రజా ప్రతినిధులు (ఫైల్)

**దేవరకద్ర, ఆగస్టు 9 ప్రభాతవార్త:** ఇండ్ల స్థలాల లబ్ధిదారులు అన్యాయం జరిగిందని హైకోర్టును ఆశ్రయించిన కౌకుంట్లకు చెందిన ప్లాట్ల పట్టాదారులు మాట్లాడుతూ 16ఎకరాల 24 గుంటల భూమిని 1984 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం భూ యజమానికి పరిహారం చెల్లించి భూమిని స్వాధీనం చేసుకున్నారు.ఈ స్వాధీనం చేసుకున్న భూమిని కౌకుంట్లకు చెందిన బడుగు బలహీన వర్గాలకు చెందిన మొత్తం 206మంది నిరుపేదలకు ఇండ్ల స్థలాల కోసం ప్లాట్ల పట్టాలు ఇవ్వడం జరిగింది.కానీ ప్లాట్ల లబ్ధిదారులకు ఎవరిది ఏ ప్లాటు అనేది కేటాయించలేదు.ఆర్ఓఆర్‌లో పేరు మారకపోవడంతో 2015లో ప్రభుత్వానికి భూమి కేటాయించిన వ్యక్తి హైకోర్టులో కేసువేయడంతో 2024 కోర్టు తీర్పు అనుకూలంగా వచ్చింది.దీంతో అప్పట్లో ఉన్న పాలకులు,అధికారుల నిర్లక్ష్యం వలన నిరుపేదలకు అన్యాయం జరుగుతుందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకొని పరిహారం చెల్లించిన కూడా భూమి కేటాయించిన వ్యక్తి తప్పుడు సమాచారంతో న్యాయ వ్యవస్థను తప్పుదారి పట్టించారన్నారు. తమకు అన్యాయం జరుగుతుందని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన ఫలితం లేకపోవడంతో 2025 లో ప్లాట్ల లబ్ధిదారులు ఫుల్ బెంచ్ హైకోర్టును ఆశ్రయించారు.దీంతో హైకోర్టు 29,జులై 2025రోజు మూడువారాల్లో ప్రభుత్వం సమాధానం చెప్పాలని తీర్పునిచ్చింది. సోమవారం రోజు స్థానిక ఎమ్మార్వో,ఎంపీడీవోను కలిసి చట్టపరంగా చర్యలు తీసుకొని బీసీ,మైనార్టీలకు ప్లాట్లు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. ప్లాట్ల లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని గ్రామస్తులు అన్నారు.

**మా ప్లాట్లు మాకు ఇప్పించండి.:**
**కురువ ఈరన్న**



1984లో మాకు ఇండ్ల స్థలాల కోసం ప్లాట్ల పట్టాలు ఇవ్వడం జరిగింది. కానీప్లాట్ల లబ్ధిదారులకు ఎవరిది ఏ ప్లాటు అనేది కేటాయించలేదు. అయితే ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో డబ్బులు తీసుకున్నవారు ఆ భూమిని తమదని పేర్కొం టూ సాగు చేసుకుంటున్నారు. అధికారులు సమగ్ర విచారణ జరిపి పేదలకు న్యాయం చేయాలని కోరారు.



**మాకు న్యాయం చేయండి..**
**నీలి శ్రీనివాసులు**

సర్వేనెంబర్ 435 ఏలో ఉన్న భూమిని ప్రభుత్వం సేకరించి, మొత్తం 206 మంది పేదలకు ఆ భూమిలో ప్లాట్లు చేసినారు. ఆ భూమికి సంబంధించిన వారు హైకోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చి ఒకఆర్డర్ కాపీ తెచ్చుకొని ఆ భూమి మాది అని సాగు చేసుకుంటున్నారు. మా ప్లాట్లకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు మా దగ్గర సిద్ధంగా ఉన్నాయి. మా ప్లాట్లను మాకు స్వాధీనపరిచి న్యాయం చేయండి.

**న్యాయం జరిగే వరకు పోరాడుతాం**
**వై కిషన్ రావు,కాంగ్రెస్ జిల్లాప్రధాన కార్యదర్శి**



కౌకుంట్ల మండలానికి చెందిన గ్రామస్తుల 206 ప్లాట్లు గతంలో భూదానం చేసిన వారికి నగదు ముట్టినది. ప్రభుత్వం డబ్బులు చెల్లించిన భూమిని తిరిగి తీసుకెళ్లడం కౌకుంట్ల మండల రైతులకు పెద్ద ఎత్తున నష్టపోయింది. ఇట్టి భూమిని మా లబ్ధిదారులకు చేరేవరకు మేమంతా కలిసికట్టుగా పోరాడుతాం.ఆర్డర్ కాపీ లేదని, ఆర్ఓఆర్ లో పేరు మారకపోవడంతో 2025లో ప్లాట్ల లబ్ధిదారులు ఫుల్ బెంజ్ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు 29 జూలై 2025 రోజు మూడు వారాల్లో ప్రభుత్వం సమాధానం చెప్పాలని తీర్పునిచ్చింది.

**చట్టపరంగా బీసీలకు, మైనారిటీలకు ప్లాట్లు కేటాయించాలి**
**కె.బి.ఆర్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు**



కౌకుంట్ల మండల కేంద్రంలో పేదలకు మంజూరైన బీసీ మైనార్టీలకు ఇంటి స్థలాలను కేటాయించాలని, అధికారులు సమగ్ర విచారణ జరిపి పేదలకు న్యాయం చేయాలన్నారు. కేస్ నెంబర్ 807 ప్రకారం మాకు మూడు వారాలు గడువు ఇచ్చింది ప్రభుత్వానికి, పట్టాదారులకు పార్టీలకు అతీతంగా మాకు ఉన్న ప్లాట్లను మేము సాధించే వరకు కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. సోమవారం ప్రజావాణిలో ఎమ్మార్వో, ఎంపీడీవోలను కలిసి,చట్టపరంగా చర్యలు తీసుకుని బీసీ మైనార్టీలకు ప్లాట్లు కేటాయించాలని వినతి పత్రం అందజేశామన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న దుందుభి



మొల్గర వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న దుందుభి



రాకపోకలు జరుగకుండా మొల్గర వద్ద బారికేడ్లు

**ఉప్పునుంతల, ఆగస్టు 9 ప్రభాతవార్త :** మండలంలో ప్రవహిస్తున్న దుందుభి శనివారం ఉదయం నుంచి ఉధృతి పెరిగింది. మొల్గర ఉల్పర గ్రామాల మధ్య దుందుభి వాగు ఉదృతంగా ప్రవహిస్తుండడంతో ఉప్పునుంతల ఎస్సై వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో అచ్చంపేట నుంచి ఉల్పర మొల్గర మీదుగా కల్వకుర్తి వెళ్లే ఆర్టీసీ బస్సులు నిలిపివేశారు. అచ్చంపేట నుంచి కంసానిపల్లి, చింత పల్లి మీదుగా కల్వకుర్తికి ఆర్టీసీ బస్సులను నడిపిస్తున్నారు. దుందుభి వరద ఉదృతి తగ్గేంత వరకు ఈ మార్గం గుండా రాకపోకలు చేయకూడదని ఎస్సై వెంకట్ రెడ్డి సూచించారు. దుందుభి వాగు ఉదృతి గంట గంటకు పెరుగుతుండడంతో గ్రామస్తుల సహకారంతో రాకపోకలు పూర్తిగా నిలిపివేశారు.

## 13 వరకు రైతు భీమా నమోదు

**ఉప్పునుంతల, ఆగస్టు 9 ప్రభాతవార్త :** మండలంలో రైతు బీమా చేసుకుని రైతులకు ఈనెల 13 వరకు బీమా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ తెలిపారు. భూభారతి పోర్టల్‌లో డిజిటల్ సైన్ చేసిన పట్టాదారుల వివరాలు, కమీషనర్ ట్రైబల్ వెల్ఫేర్ నుంచి అందిన ఆర్ఓఎఫ్ఆర్ పట్టు ఒల్డర్ల వివరాల ఆధారంగా పాత కొత్త అర్హులైన రైతుల బీమా పునరుద్ధరణ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 18 నుంచి 59 సంవత్సరాలకు వయసు గల ఉన్న వారు మాత్రమే అర్హులని తెలిపారు. పుట్టిన తేదీ 14.8.1966 నుంచి 14.08 .2007 వరకు ఉన్న రైతులు బీమా నమోదుకు అర్హులని ఆయన సూచించారు. అర్హులైన రైతులు రైతు ఆధార్ కార్డు, భూమి పట్టా పాసు పుస్తకం, నామిని ఆధార్ కార్డు, రైతు బీమా ఎన్రోల్మెంట్ ఫారం ఒరిజినల్‌తో పాటు జిరాక్స్ కాపీలను సంబంధిత కార్యాలయంలో అందజేయాలని ఆయన వివరించారు. ఒకవేళ రైతు బీమా నమోదుకు అందుబాటులో లేని రైతులు తమ డాక్యుమెంట్ ను వాట్సాప్ ద్వారా పంపిస్తామంటే చెల్లదని, భూమి కలిగిన రైతు నమోదుకు తమ ఒరిజినల్ కాగితాలతో పాటు జిరాక్స్ కాపీలను సమర్పించాలని మండల వ్యవసాయ అధికారి వివరించారు. రైతు బీమా నమోదు చేసుకోవాల్సిన రైతులు తమ గ్రామాల క్లస్టర్ పరిధిలో ఉన్న రైతు వేదిక వద్ద విస్తీర్ణ అధికారులు అందుబాటులో ఉంటారని వారి వద్దకు వెళ్లి భీమా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ వివరించారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు

**అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్**



కొరటికల్లులో లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఉప్పునుంతల, ఆగస్టు 9 ప్రభాతవార్త :** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందుతుందని అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపి రెడ్డి రమేష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని కొరటికల్ గ్రామంలో అర్హులైన 20 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు మంజూరు కావడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిరెడ్డి వెంకట్ రెడ్డి, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపిరెడ్డి రమేష్ రెడ్డిల చేతుల మీదుగా పంపిణీ చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 10ఏళ్ల కాలం నుంచి రేషన్ కార్డులు ఎంతో మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రేషన్ కార్డుల పంపిణీ చేయడం పట్ల లబ్ధిదారులు ప్రత్యక్షంగా అభినందించారు. రేషన్ కార్డు ఆహార భద్రతకు భరోసా కల్పిస్తుందన్నారు. పేదలందరికీ సన్న బియ్యం అందించి పేదల కడుపు నింపుతున్నారన్నారు. ఇంకా గ్రామంలో అర్హత కలిగి రేషన్ కార్డు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిరంతర ప్రక్రియ కావడంతో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

## ఎస్‌టియు ఆర్థిక కమిటీ సభ్యుడిగా సుదర్శన్



**ఉప్పునుంతల, ఆగస్టు 9 ప్రభాతవార్త :** ఎస్‌టియు రాష్ట్ర ఫైనాన్స్ మెంబర్‌గా ఒగ్గు సుదర్శన్ నియమించినట్లు ఎస్‌టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్ రావు తెలిపారు. శనివారం స్టేట్ టీచర్స్ యూనియన్ అత్యవసర కార్యవర్గ సమావేశం సంఘం అధ్యక్షుడు మురళి అధ్యక్షతన జరిగింది. గత నెలలో పదవి విరమణ పొందిన ఎస్టియు రాష్ట్ర ఫైనాన్స్ నెంబర్ మాదంశెట్టి సత్యనారాయణను ప్రత్యేకంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో అచ్చంపేట ప్రాంతవాసి టంగాపూర్ ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఒగ్గు సుదర్శన్‌ను రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులుగా నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం. పర్వత్ రెడ్డి, సదానంద గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు, రాష్ట్ర ప్రతినిధులు ఈశ్వర్, లక్ష్మారావు, రమేష్, ప్రభాకర్, జమీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మస్తీపూర్ గ్రామంలో సిసి రోడ్లు పనులు ప్రారంభం



అమరచింత మండలంలోని మస్తీపూర్ గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**అమరచింత ఆగస్టు 9, ప్రభాతవార్త:** అమరచింత మండలంలోని మస్తీపూర్ గ్రామంలో శనివారం కోటి నిధులతో చేపట్టనున్న సిసిరోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ మస్తీపూర్ గ్రామ అధ్యక్షులు, సత్తన్న, మున్నేప్ప మాట్లాడుతూ, మస్తిపూర్ గ్రామానికి సిసిరోడ్డు మంజూరుచేయాలని అనేకమార్లు గత ప్రభుత్వానికి విన్నవించిన పట్టించుకోలేదని వారు అన్నారు. రాష్ట్ర పశుసంవర్ధక , మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఎన్నికల్లో మస్తీపూర్ గ్రామానికి సిసి రోడ్లు వేస్తానని వాగ్దానం చేసిన రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చారని వారు అన్నారు. మస్తీపూర్ గ్రామానికి సిసి రోడ్లు పనులు ప్రారంభం సందర్భంగా డాక్టర్ వాకిటి శ్రీహరికి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే సిసి రోడ్డు పనులను నాణ్యత పాటించాలని వారు కోరారు. జూరాల ప్రాజెక్టు సందర్శకులకు సిసి రోడ్లు వెయ్యడం వల్ల సందర్శకులకు ఎలాంటి ఇబ్బంది కలగ దని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు, కురుమన్న, లక్ష్మారెడ్డి, రామన్న తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు వహించాలి

**మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులపై**

**చట్టరీత్య చర్యలు తీసుకుంటాం : ఎస్ఐ కృష్ణదేవ**




**ఊర్కొండ, ఆగస్టు 9 ప్రభాతవార్త:** వాహనాలు నడిపే సమయంలో రోడ్డు నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తలు వహించాలని ఊర్కొండ ఎస్ఐ కృష్ణదేవ పేర్కొన్నారు. మేజర్లు కాకుండా మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణదేవ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలని, తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి వాహనదారులు సహకరించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ద్విచక్రవాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే సమయంలో సీటు బెల్ట్ తప్పకుండా వాడాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ఎస్ఐ తెలిపారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ, అతివేగం వల్ల ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఉండటంతో వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.




# నర్వలో భారీ వర్షం..

**పొంగిన వాగులు,వంకలు.. రాయికోడ్‌లో అలుగులు పారుతున్న చెరువులు**

**నర్వ, ఆగస్టు9 ప్రభాతవార్త:** తుఫాను, అల్పపీడనం ప్రభావంతో నర్వ మండల వ్యాప్తంగా వర్షం దంచికొట్టింది. శనివారం తెల్లవారు జామున 4:30 నుండి ఉదయం 8:00 గంటల వరకు నర్వ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎడతెరిపి లేకుండా భారి వర్షం కురిసింది. దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి గ్రామాలలోని వాగుల,వంకలు పొంగి పారాయి. చెరువులు,కుంటలు నీరు నిండి మత్తడి పారడంతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. రాఖీ పండుగ కావడంతో గ్రామాల్లో మహిళలు తల్లిదండ్రుల ఇళ్లకు, ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షంతో మరోసారి సాగు పనులకు అంతరాయం కలిగింది. శనివారం కురిసి నభారీ వర్షానికి ప్రధాన వీధులు జలమయమయ్యాయి. దీంతో ఆయా ప్రదేశాల్లో పాదచారులు, ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కనుక మండల కేంద్రానికి పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు. వాతావరణ శా ఖవర్షం ఇంకో రెండు రోజులు ఉండని సూచించడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు.



అలుగు పారుతున్న రాయికోడ్ కొత్త చెరువు

## సంగం బండ రిజర్వాయర్ గేట్లు ఎత్తి నీటి విడుదల



గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన దృశ్యం

**మక్తల్ టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త :** శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా కర్ణాటక పరివాహక ప్రాంతం నుండి అతిగా నీరు రావడంతో సంగంబండ చిట్టెం నర్సిరెడ్డి బాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి ఒక గేటు ఎత్తి 500 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు నిర్వాహక ఇంజనీరు భానుచంద్ర తెలియజేశారు. వాగు పరివాహక ప్రాంతాలలోని రైతులందరూ వ్యవసాయ మోటార్లు పంపుసెట్లు వంటి వాటిని జాగ్రత్తగా చూసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. భారీవర్షాల కారణం చేత పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి మీడియా ద్వారా తెలియజేశారు.

## గొలపల్లి వాగు రాకపోకలకు అంతరాయం



ఉధృతంగా ప్రవహిస్తున్న గొల్లపల్లి వాగు

మక్తల్ మండలం గొల్లపల్లి గ్రామ పరిధిలో ఉన్న వాగు ఉధృతంగా ప్రవహించి రాకపోకలకు ఇబ్బందులు అయ్యాయి. మంతన్ గౌడ్ నుండి మక్తల్ రావాలంటే ఈ వాగును తప్పకుండా దాటి రావాల్సిందే. వాగు పొంగి నీరు పారడంతో రాకపోకలకు వాహనదారులకు తీవ్ర అంతరాయం కలిగింది. ఎన్నో ఏళ్ళ నుండి ఈ వాగుకి బ్రిడ్జి ప్రతిపాదన పెట్టాలని ప్రజలు వినతులు సమర్పించిన ఫలితం లేకపోయిందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వంతెన ప్రతిపాదించి ఇబ్బందుల నుండి కాపాడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# దమ్మింటే డిపిఆర్ బయట పెట్టాలి

**రైతులను భయపెట్టడం మానుకోవాలి.. జి.సుభాష్ బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు**




రిలేదీక్షలో పాల్గొన్న భూ నిర్వాసితులు

**దామరగిద్ద,ఆగస్టు9 ప్రభాతవార్త:** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా దామరగిద్ద మండలంలోని ఎన్ని గ్రామాలకు సాగునీరు అందుతుంది అనే డిపిఆర్ (డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) విషయాన్ని అధికార పార్టీ నాయకులు అధికారులు రైతులకు చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు మాజీ సర్పంచ్ జి. సుభాష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శనివారం భూ నిర్వాసితులు నిర్వహించిన రిలే దీక్షలో పాల్గొనివారికి సంఘీభావం తెలుపుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దామరగిద్ద మండలంలో నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా ఏ గ్రామంలో ఎన్ని సర్వే నెంబర్లకు సాగు నీరు అందుతుంది, ప్రాజెక్ట్ ఎన్ని ఎకరాలలో చేపడుతున్నారు, ఎంత మంది రైతులకు లబ్ధి చేకూరుతుంది అనే విషయాన్ని ప్రతి గ్రామంలో రైతుసభ ఏర్పాటు చేసి రైతులకు వివరించాలని అన్నారు. ఇప్పటి ప్రాజెక్ట్ ఎవరు వ్యతిరేకం కాదని భూములు కోల్పోతున్న రైతులకు స్పష్టమైన భరోసా ఇవ్వాలని భూములు ఇవ్వకుంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇళ్ల రేషన్ కార్డు పింఛన్‌లు అపుతామని కాంగ్రెస్ నాయకులు భయపెట్టడం మానుకోవాలన్నారు. భూసేకరణ చట్టం పై ప్రతి రైతుకు అవగాహన కల్పించాలని కోరారు.

## ఈ ప్రాంత రైతుల కోసం రాజీనామా చేయండి

**జిల్లా ఏర్పాటుకై పదవికి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే**

**రైతులకు సమన్యాయం జరగాలంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యాలి**

**- బిఆర్ఎస్ జిల్లా నాయకులు గవినోళ్ళ శ్రీనివాస్ డిమాండ్**



బిఆర్ఎస్ జిల్లా నాయకులు గవినోళ్ళ శ్రీనివాస్

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 9 ప్రభాతవార్త:** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద భూములు పోగొట్టుకున్న రైతులు దాదాపు 26 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే అధికార పార్టీ నాయకులకు అధికారులకు ఏమాత్రం చర్చలు జరపకపోవడం చాలా విడ్డూరం అంటూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గవినోళ్ళ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులన్న వారి సమస్యలన్న ప్రజా ప్రతినిధులకు చులకనై పోయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు వర్షాలు పడి పంటలు పండించుకొనే సమయంలో ఇలా న్యాయం కోసం రోడెక్కడం చాలా బాధాకర విషయం అన్నారు. నిజంగా ఈ ప్రాంత రైతుల గురించి ఆలోచించినట్లయితే ఈ ప్రాంత ప్రజల ఓట్ల తో ప్రజాప్రతినిధులుగా గెలిచినట్లయితే రైతుల కోసం వెంటనే రాజీనామా చేయాలన్నారు. గతంలో నారాయణపేట జిల్లాగా ఏర్పడాలని అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న ఎస్. రాజేందర్ రెడ్డి జిల్లా ప్రజల కోసం ఏమాత్రం ఆలోచించకుండా వెనకడుగు వేయకుండా తన ఎమ్మెల్యే పదవికి రాజీనామాను ప్రకటించారు. ప్రజల కన్నా రైతులకన్న ముఖ్యమైంది ఏది కాదన్నారు. అలాగే ప్రస్తుతం నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద ముఖ్య మంత్రి భూసేకరణ చట్టం ఉల్లంఘిస్తున్నారు. రైతులకు ఇచ్చే పరిహారం విషయంలో మాట యిచ్చి మాట తప్పారు. ముఖ్యమంత్రిని ఒప్పించలేని ఎమ్మెల్యే రైతులకు సమన్వయం జరగాలంటే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యాలని రైతుల తరపున డిమాండ్ చేస్తున్నాననన్నారు.

## దేశ రక్షణతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి



పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న దృశ్యం

**ఆత్మకూర్ ఆగస్టు 9, ప్రభాతవార్త ;** గత పది సంవత్సరాలుగా దేశ రక్షణతో పాటుగా దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కంబాలపురం రాము అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి మహా సంపర్క్ అభియాన్ గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు ఆత్మకూరు మండలంలోని మేడేపల్లి, జూరాల గ్రామాలలో బిజెపి నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాలపురం రాము మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పెద్ద ఎత్తున నిధులు అందజేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తమ పథకాలుగా చెప్పుకుంటూ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో కూడా పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని కేంద్ర ప్రభుత్వం దాదాపుగా 200 సంక్షేమ పథకాలు సంబంధించి నిధులు పెద్ద ఎత్తున విడుదల చేస్తున్న విషయాన్ని గ్రామస్థాయిలో బిజెపి కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు.దేశ రక్షణ విషయంలో సైతం నరేంద్ర మోడీ ఎవరికి తలవంచకుండా స్వామిమాణంతో అభివృద్ధి పయనంలో కొనసాగిస్తున్న విషయాన్ని గుర్తించి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల బిజెపి అధ్యక్షులు అశోక్, భూపాల్ యాదవ్, మక్తల్ నియోజకవర్గం బిజెపి కోకన్వీనర్ రేచింతల శ్రీనివాస్, స్థానిక నాయకులు, మేడిపల్లి ఆంజనేయులు, మనోహర్ గౌడ్, తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలను పాటిద్దాం.. ప్రమాదాలను నివారిద్దాం

**వాహనదారులు ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలి**

**హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వారికి రాఖీ**

**కట్టి శుభాకాంక్షలు తెలిపిన**

**ట్రాఫిక్ పోలీసులు : వనపర్తి సీఐ కృష్ణయ్య**

**వనపర్తి, ఆగస్టు 9 ప్రభాతవార్త :** ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించడమే కాదు, ఆ నిబంధనలు పాటించే వారిని గౌరవిస్తామని వనపర్తి ట్రాఫిక్ పోలీసులు నిరూపించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని వనపర్తి సీఐ కృష్ణయ్య అన్నారు. శనివారం రక్షాబంధన్ సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్. ఆదేశాల మేరకు వనపర్తి సీఐ, కృష్ణయ్య వనపర్తి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వాహనదారులకు మహిళా కానిస్టేబుళ్లు ట్రాఫిక్ కానిస్టేబుళ్ళతో రాఖీలను కట్టీ పువ్వులను స్వీట్లు పంచుతూ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణయ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యత అన్నారు. సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించ వచ్చున్నారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని, మద్యం సేవించి, అధిక వేగంతో వాహనాలు నడపరాదని, వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని సీఐ అన్నారు. హెల్మెట్ ఉపయోగం గురించి విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, మహిళ కానిస్టేబుళ్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పిస్తున్న సిఐ కృష్ణయ్య

## చెర్వులు,కుంటలు కళకళ

**- అలుగు పారుతున్న వాగులు,వంకలు**

**- అలుగుకు అడుగు దూరంలో కత్తిగాని చెర్వు**



కాజ్‌వే నిండుకుని పారుతున్న గోపన్నపల్లెవాగు

**భూత్పూర్,ఆగస్టు 9,ప్రభాతవార్త :** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చెరువులు,కుంటలేకమయ్యాయి. అలుగు,యేరులై పారుతున్నాయి.నీరు లేక ఎండిన చెర్వులు,కుంటలు భారీ వర్షాలు,వరదల కారణంగా చెరువులు,కుంటలు నిండి అలుగులు పారుతూ వాగులు,వంకలు పొంగిపారుతున్నాయి.,భూత్పూర్ మండలం పోతులమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని శివారు గ్రామం గోపన్నపల్లెవాగు పైనుంచి వచ్చే వరదపాటుతో కాజ్‌వే రెండడుగుల లోతుతో పారుతోంది.గురువారం, శుక్ర,శనివారాలలో కురిసిన భారీ వర్షం కారణంగా గోపన్నపల్లె వాగుపై రాకపోకలకు తీవ్ర అంతరాయమేర్పడింది.ఇక భూత్పూర్‌కు సమీపంలోని కత్తిగానిచెర్వు నిండి అలుగు పారేందుకు ఒక్క అడుగు మాత్రమే మిగిలి ఉంది.శనివారం రాత్రికల్లా చెర్వు నిండి అలుగు పారే అవకాశముందని గ్రామస్తులు,మత్స్యకారులు తెలిపారు.

## పిడుగుపాటుకు ఎద్దు మృతి



మృతి చెందిన ఎద్దు

**మాగనూర్,ఆగస్టు 9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామానికి చెందిన రైతు కర్రె తాయపొల్ల బాలప్పకు చెందిన ఎద్దు శనివారం తెల్లవారుజామున తన పొలం దగ్గర పిడుగుపాటుకు గురై మృతి చెందింది. ఎద్దు విలువ సుమారు ఎనభై వేలు ఉంటుందని రైతు తెలిపారు. కష్టకాలంలో ఉన్న రైతును ప్రభుత్వం ఆదుకోవాలని వివిధ పార్టీల నాయకులు కోరారు.

## వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

**భూత్పూర్,ఆగస్టు 9,ప్రభాతవార్త :** శనివారం తెల్లవారుజామున భూత్పూర్‌కు సమీపంలోని పోలీస్‌స్టేషన్‌కు ఎదురుగా పెట్రోల్ పంప్ వద్ద జాతీయ రహదారి-44పై గుర్తుతెలియని వాహనం ఢీకొట్టగా గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడని భూత్పూర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్,ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.దాదాపు 45ఏళ్ల వయస్సున్న మగమనిషి నల్లని చారల షర్ట్ ధరించి రోడ్డుపై చచ్చి పడిఉన్నాడని పేర్కొన్నారు.శవాన్ని శవపరీక్షల నిమిత్తం జిల్లా ప్రభుత్వ ప్రధానోసుపత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.వ్యక్తికి సంబంధించిన కుటుంభీకులు,సంబంధీకులు వివరాల కోసం తమను కానీ,జిల్లా ఆసుపత్రిలో సంప్రదించాలని కోరారు.

## 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



అంబులెన్స్‌ను తనిఖీ చేస్తున్న దృశ్యం

**ఊర్కొండ, ఆగస్టు 9 ప్రభాతవార్త:** ఊర్కొండ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్‌ను నాగర్‌కర్నూలు జిల్లా మేనేజర్ శ్రీను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో అంబులెన్స్‌లోని వివిధ రకాల పరికరాలు మరియు వాటి పనితీరు మందులు మరియు రికార్డులను పరిశీలించడం జరిగిందని, ఏదైనా పరికరాలు పని చేయకపోతే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అంబు లెన్స్‌లో ఉండేటట్లు సరిచూసుకోవాలని ఆయన పేర్కొన్నారు. కేసు వచ్చిన తక్షణమే 108 అంబులెన్సులు సంబంధిత ప్రదేశానికి చేరుకొని క్షతగాత్రులను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని ఆయన పేర్కొన్నారు. అంబులెన్స్ సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలని నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంబులెన్స్ సిబ్బంది మారుతీ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నాణ్యతంగా నిర్మించుకోవాలి

**ఖిల్లా గణపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త;** ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు నాణ్యవంతంగా నిర్మించుకోవాలని ఎమ్మెల్యే మెగా రెడ్డి సూచించారు. శనివారం మండల కేంద్రంలో రాజేశ్వరికి ఇంద్రమ్మ ఇల్లు మొదటి బిల్లును చెక్కు ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు అందరికీ ఇందిరమ్మ ఇళ్లను విడుదలవారీగా మంజూరు చేస్తామని చెప్పారు. మండలానికి 403 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని 66 ఇండ్లు బేస్మెంట్ వరకు పూర్తయినవని చెప్పారు. మొదటి బిల్లు లక్ష రూపాయలు అందజేయడంతో లబ్ధిదారు రాజేశ్వరి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మేఘారెడ్డి రాఖీ పౌర్ణమి సందర్భంగా నరసింహ స్వామి గుట్టను సందర్శించి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పద్మశాలీలు ప్రత్యేకంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అంతకుముందు పత్రిక విలేఖరి శాంతా కుమార్ గృహప్రవేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి, ఆకారం ప్రకాష్ ,బాలకృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ యాదగిరి ,క్యామరాజు, శ్రీరాములు, సాయి చరణ్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

## అరుణమ్మ కృషివల్లే నవోదయం విద్యాలయం

**- ఎంపీ అరుణమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి**

**మహబూబ్‌నగర్,ఆగస్టు9,ప్రభాతవార్త:** పాలమూరు వాసుల దశాబ్దాల కోరిక నెరవేరిందని, మహబూబ్నగర్ ఎంపీడీకే అరుణమ్మ కృషివల్లే సాధ్యమైందని బిజెపి మహిళా మోర్చా మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మహబూబ్నగర్ జిల్లాకు నవోదయ విద్యాలయం మంజూరు కావడమే కాకుండా బాలానగర్ మండల లోని పెద్దయిపల్లి వద్ద 20 ఎకరాల సువిశాల స్థలంలో నూతన భవనం ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సంతోషకరమైన విషయం అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు సంబంధించి వట్టెంలో 1994లో నవోదయ విద్యాలయం ఏర్పాటు అయిందని జిల్లాకు ఒకే విద్యాలయం ఉందని ఇప్పుడు మహబూబ్నగర్లో కూడా విద్యాలయం ఏర్పాటు కావడం జిల్లా విద్యార్థులకు ఎంతో మేలు చేకూరాలని ఉంది అన్నారు. ఈ ఏడాది నుంచే పాలమూరులో తరగతులు ప్రారంభించడం శుభ పరిణామం అని పాలమూరు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎంపీ అరుణమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నవోదయ పాఠశాల రావడం అభినందనీయం

**ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**రాజాపూర్, ఆగస్టు 9 ప్రభాతవార్త :** నవోదయ విద్యా కేంద్రాన్ని మంజూరు చేస్తూ కేంద్ర ప్రభుత్వం శుక్రవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేయడం పట్ల రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి, ఎంపీ డీకే అరుణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.బాలానగర్ మండల కేంద్రం సమీపంలోని పెద్దాయపల్లి గ్రామ శివారులో గల 20 ఎకరాల స్థలాన్ని నవోదయ పాఠశాలను నిర్మించేందుకు అనుకూలమైనదిగా నిర్ణయిం చారని వారు తెలిపారు.జిల్లాకు నవోదయ పాఠశాలను మంజూరు చేయించడానికి, తమ నియోజకవర్గం బాలానగర్ మండలం పెద్దాయపల్లి గ్రామంలో శాశ్వత భవన నిర్మాణానికి అనుమతులు తెప్పించడానికి అన్ని విధాల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి కృషిచేయడం అభినందనీయమని ఈసందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సభావట్ శ్రీనివాస్ నాయక్

## పేటకు చేరుకోనున్న అమరవీరుల కలశ యాత్ర


పేటలో రేజాంగుల అమరవీరుల కలశ యాత్ర

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 9 ప్రభాతవార్త:** అఖిల భారత యాదవ మహాసభ జాతీయ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13 వ తేదీ నుండి బీహార్ శరణ్ జిల్లా నుండి బయలుదేరి బీహార్ మధ్యప్రదేశ్ ఒరిస్సా మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ కేరళ కర్ణాటక ఇలా మీదుగా తెలంగాణ విచ్చేస్తున్న రేజాంగుల అమరవీరుల కలశ యాత్ర పవిత్రమైన జలాన్ని జలకలశాన్ని కర్ణాటక రాష్ట్ర అఖిల భారత యాదవ మసబ అధ్యక్షు టిఎన్ శ్రీనివాస్ ఎమ్మెల్సీ చేతులమీదుగా తెలంగాణ రాష్ట్ర అఖిలభారత యాదవ మహాసభ అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్ యాదగిరి జిల్లా గురుమటకల్ గురుపతంలో జరిగిన బహిరంగ సభలో అందుకున్నారు. ఈ యాత్రలో కర్ణాటక తెలంగాణ రాష్ట్ర కమిటీ ద్వారా నాయకులతోపాటు జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల హరిబాబు యాదవ్, మహిళా మూర్చ అధ్యక్షురాలు బొంతు శ్రీదేవి యాదవ్ యాత్ర జాతీయ కన్వీనర్ జాయింట్ కన్వీనర్ రాజశేఖర్ యాదవ్, రాష్ట్ర కన్వీనర్ జక్కుల శ్రీనివాస్ యాదవ్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కన్వీనర్ వెంకట్ నర్సయ్య యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘువీర్ యాదవ్, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు తిరుపతి యాదవ్, నారాయణపేట జిల్లా శాఖ అధ్యక్షులు కాంట్రాక్టర్ బాలప్ప యాదవ్, ప్రధాన కార్యదర్శి చెన్నప్ప యాదవ్, కోశాధికారి గోపాల్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి చందు యాదవ్, ఉశప్ప యాదవ్, రాజు యాదవ్, చిన్నయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మనోహర్‌రెడ్డి**

**ఊర్కొండ, ఆగస్టు 9 ప్రభాతవార్త:** వర్షాకాలం కావడంతో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మనోహర్‌రెడ్డి ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తుండడం వలన ప్రజలు విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, రైతులు వ్యవసాయ పొలాల్లో పనులు చేస్తున్న పనిని పక్కకు పెట్టి వర్షాలు ఆగిన తర్వాత చేసుకోవాలని ఆయన కోరారు. ఉరుములు మెరుపులతో వర్షం కురుస్తున్న సమయంలో అకస్మాత్తుగా పిడుగులు పడే ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయని, ప్రజలు, రైతులు సురక్షితంగా ఉండాలని, వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల కింద ఉండకూడదని ఆయన తెలిపారు. గ్రామాల్లో పాత ఇండ్లలో, మట్టి మిద్దెలో ఉండకుండా సురక్షితమైన ప్రాంతంలో ఉండాలన్నారు. వర్షాలకు మట్టి మిద్దెలు తడిసి కూలిపోయే ప్రమాదాలు ఉన్నందు వల్ల మట్టి మిద్దెలో నివసించే ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.

## సీఎం,ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

**జడ్చర్ల, ఆగస్టు9, ప్రభాతవార్త:** జడ్చర్ల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం చేశారు. బాలానగర్ మండలం పెద్దయిపల్లి సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు చేయించడాన్ని పురస్కరించుకుని జడ్చర్ల మండల, టౌన్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇప్పటికే రూ.150 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, మహబూబ్‌నగర్ – జడ్చర్ల మధ్య ట్రిపుల్ ఐటీ కళాశాల మంజూరు కావడం, తాజాగా నవోదన విద్యాలయం మంజూరు కావడంతో జడ్చర్ల విద్యారంగంలో ఉన్నతస్థాయికి వెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఎంపీ డీకే అరుణమ్మ సహకారంతో నవోదయ మంజూరు కావడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.


క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

# ఘనంగా రక్షా బంధన్


ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి రాఖీ కడుతున్న సోదరి రామేశ్వరమ్మ


వెల్దండలో మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డికి రాఖీ కడుతున్న కొప్పురాణి


రాఖీ వేడుకల్లో అక్కా చెల్లెళ్లు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 9, ప్రభాతవార్త:** భారతీయ సంస్కృతిలో అనుబంధాలకు, పండుగలకు ప్రాధాన్యతనిస్తారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల్లో రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. అక్కా చెల్లెళ్లు అన్నదమ్ములకు రాఖీలు కట్టి నీవు నాకు రక్షా, నేను నీకు రక్షా అంటూ ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి స్వగృహయంలో సోదరీ రామేశ్వరమ్మ ఎమ్మెల్యే అయినటువంటి తమ సోదరుడికి రాఖీ కట్టారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి ఆమె సోదరి ఇందిర రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల మమతానురాగాల ప్రేమానుబంధాలను చాటి చెప్పే పండుగ రాఖీ అని, అక్కాచెల్లెళ్లు అందరు సంతోషంగా ఉండాలని, సమాజంలో సాటి మహిళలందరి మనం సోదరీమణులుగా గౌరవించాలన్నారు. అదే విధంగా రాఖీ కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపి దీవెనలు అందుకుంది. రాఖీ పండుగను పురస్కరించుకొని కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ నియోజకవర్గ కేంద్రాల్లోని ప్రజలకు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే రాఖీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

**కల్వకుర్తి మున్సిపల్ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు...**

**-మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్**

అన్నచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల అపురూప అనుబంధానికి ప్రతీక రక్ష బంధన్ అని కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌లు అన్నారు. తనకు రక్షణగా ఉండాలని, అప్యాయతతో ప్రతి సోదరి తన సోదరుడికి రాఖీ కడుతారని వారు తెలిపారు. అందుకు ప్రతిగా సోదరి క్షేమం కోరుతూ అండగా ఉండటమే రక్షబంధన్ అర్థమని వారు వివరించారు. అక్కాచెల్లెళ్ళ, అన్నతమ్ముళ్ల చేతికి కట్టే పవిత్ర బంధనం రాఖీ, ప్రేమానురాగాలను, ఒకరి పట్ల ఒకరి బాధ్యతను, రక్షణను గుర్తు చేసే పవిత్ర దారమని అభివర్ణించారు. రాఖీ పౌర్ణమిని అందరు ఆనందోత్సవాల మధ్య అత్యంత భక్తి శ్రద్ధ నిర్వహించుకోవాలని సూచించారు. కల్వకుర్తి మున్సిపల్ ప్రజలకు మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌లు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

**వెల్దండలో..**

వెల్దండ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో రాఖీ పౌర్ణమి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సోదరులకు సోదరీమణులు రాఖీలు కట్టి స్వీట్స్ తినిపించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ మహిళా నాయకురాల కొప్పురాణి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు రాఖీలు కట్టి స్వీట్స్ తినిపించారు.

**సిల్క్ తాడు కాదు...**

**రాఖీ అంటే...రక్షణ కవచం**

**వంగూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త:** ఒక చెల్లి ఒక అన్నయ్యకు కట్టే... సిల్క్ తాడు కాదు రాఖీ అంటే... ఒక్క అక్క తమ్ముడికి కట్టే దారపు పోగు కాదు... రాఖీ అంటే...నమ్మకాన్ని కోరుతూ సోదరి కట్టే ప్రేమసూత్రం. నా సోదరుడికి ఏ కష్టం రాకూడదని శాసిస్తూ కట్టే రక్షణ కవచం. తల్లిదండ్రులు లేకున్నా అన్నీ తానై ఉంటానంటూ ఓ అన్నయ్య చెల్లికి ఇచ్చే వాగ్దానం. ఓ తమ్ముడు అక్కకి చేసే కృతజ్ఞతాభివందనం. రాఖీ పౌర్ణమి రక్షాబంధన్ సందర్భంగా అత్తరింట్లో ఎన్నో ఇబ్బందులు పడుతున్న ఆ కష్టాలన్నీ మరిచిపోయి నా రక్షకుడు సంతోషంగా ఉండి ఎల్లపుడు నాకు తోడు ఉండాలని ఎంతో దూరం నుంచి పుట్టింటికి చేరుకొని అన్న తమ్ముడికి రాఖీని కట్టి ఆశీర్వాదం అందిస్తుంది అమ్మ లాంటి అక్క, చెల్లెల్లు. వంగూరు మండలంలో హైందవ సంప్రదాయ ప్రకారం అక్క, చెల్లెల్లు... అన్న తమ్ముడికి రాఖీ కట్టి రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.

**ఘనంగా రక్షాబంధన్ వేడుకలు**

**-రాఖీలు కట్టించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్,మాజీ ఎమ్మెల్యే ఆల**

**భూత్పూర్,ఆగస్టు 9,ప్రభాతవార్త :** అన్నాచెల్లెల్ల అనురాగానికి ప్రతీకగా,సోదరీ సౌభ్రాతృత్వానికి నిదర్శనంగా మన హిందూదేశంలో రాఖీలు కట్టించుకోవడం ఆనవాయితీ.రాఖీలు కట్టే సాంప్రదాయం ఈనాటికాదు..యుగాల నుండి ఆచారంగా వస్తున్నది.లక్ష్మీదేవి పరమేశ్వరుడికి,జగన్మాత పార్వతీదేవి శ్రీమహావిష్ణువుకు పరస్పర సహకారాలు,అండదండలకు రాఖీలు కట్టించుకున్నట్లు పురాణాలు చెబుతున్నాయి.విశ్వవిజేత అలెగ్జాండర్ భారతదేశంపై దండెత్తి వచ్చినప్పుడు నాడు భారతదేశాన్ని పాలిస్తున్న తక్షశిల రాజైన పురుషోత్తముడు అలెగ్జాండర్‌ను అడ్డుకుని అతడిని తీవ్రంగా ప్రతిఘటిస్తాడు.ఓడిపోయే పరిస్థితిలో అలెగ్జాండర్ ప్రేయసీ రుక్సానా పురుషోత్తముడిని 'అన్నా..! తన భర్తను కాపాడు అంటూ పురుషోత్తముడికి రాఖీ కడుతుందట.అంతటితో పురుషోత్తముడు తన భీకర పోరును ఆపి చెల్లెలుగా భావించి రుక్సానా కోరికను మన్నించి యుద్ధాన్ని నిలిపివేస్తాడట.రాఖీ మహత్యం ఇప్పటిదికాదని ఈ చిన్ని ఉదాహరణ ద్వారా మనకు గోచరమౌతోంది.రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకుని పల్లెలు,పట్టణాలు చెల్లెల్లు,అక్కల హడావుడితో సందడి నెలకొంది.చెల్లెలు తమ అన్నయ్యలకు రాఖీలు కట్టి తమకు రక్షణగా ఉండాలంటూ అక్షితలతో ఆశీర్వాదం పొందుతారు.శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా ఇంటింటా రాఖీల సందడి నెలకొంది.రక్షాబంధన్ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూదన్‌రెడ్డి(జీఎంఆర్) జిల్లా కేంద్రంలోని బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విద్యాలయ భవన్‌లో బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు,సిస్టర్స్ తో రాఖీలు కట్టించుకోగా,మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో తన సోదరి గీతతో రాఖీ కట్టించుకున్నారు.

**నేను నీకు రక్ష... నువ్వు నాకు రక్ష...**

**అనుబంధాలకు గుర్తుగా రక్షాబంధన్ వేడుకలు**

**లింగాల ఆగస్టు 9 ప్రభాతవార్త:** అనురాగం, అనుబంధం ఆత్మవిశ్వాసం అన్ని సమపాళ్లలో కలిసిన బంధమే రక్తసంబంధం. ఎల్లలు లేని ప్రేమకు వెలకట్టలేని విలువలకు ఇది ఓ చిహ్నం. కలిసిమెలిసి పెరిగినా...అల్లరి చేస్తూ గడిపినా.. కష్టాల్లో తోడుగా నిలిచిన సోదర సోదరీమణుల ప్రేమ ఎప్పుడూ త్యాగానే కోరుకుంటుంది. శనివారం రాఖీ పౌర్ణమి పురుష్కరించుకోని లింగాల మండలంలోని వివిధ గ్రామాల్లో రాఖీ పండుగను ఘనంగా జరుపుకుంటూ కష్టసుఖాల్లో కంటికిరెప్పలా కలిసిమెలిసి ఉంటున్న తోబుట్టలందరికీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాఖీ పండుగ ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో జరుపుకుంటారు. నేను నీకు రక్ష... నువ్వు నాకు రక్ష అంటూ రాఖీ పండగ వేడుకలు ఘనంగా జరుగుతున్నారు. ఈ పండగ వేడుకలను కుటుంబ సభ్యులతో తల్లిదండ్రులు యశోద, లక్ష్మయ్య, లక్ష్మిరాజు, శ్వేత, అంజీ, వైష్ణవి, ప్రసన్న, అఖిల్‌నాథ్, మణికంఠ భవ్యశ్రీ, శేషి, కళ్యాణి, మణికంఠ, కుటుంబ సభ్యుల మధ్య రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

**అన్నా చెల్లెల ఆప్యాయతకు**

**అనుబంధానికి ప్రతికగా రక్షాబంధన్**

**ఉప్పునుంతల, ఆగస్టు 9 ప్రభాతవార్త :** అన్నా చెల్లెల అనుబంధం, ఆప్యాయతలకు ప్రతీకగా శనివారం మండలంలో రక్షాబంధన్ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. మండలంలో అన్ని గ్రామాలలో అక్క, చెల్లెలు తమ తమ సోదరులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పర్వదిన సందర్భంగా అక్క చెల్లెలు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి తమ తమ సోదరులకు రాఖీ కట్టి కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసం పౌర్ణమి రోజున జరుపుకునే ఈ పండుగ కుటుంబాలను మరింత పటిష్టం చేసుకోవడానికి ఎంతో దోహదపడుతుంది. మండలంలో రాఖీ పండుగ ఘనంగా జరుపుకున్నారు.

**తపోవన్ పాఠశాలలో వైభవంగా రక్షాబంధన్ వేడుకలు**

**దేవరకద్ర, ఆగస్టు 9 ప్రభాతవార్త:** అన్నా చెల్లి, అక్కా తమ్ముడి అనుబంధానికి ప్రతీకైన రక్షా బంధన్ వేడుకలు దేవరకద్ర మండలం డోకూర్ సమీపంలోని తపోవన్ పాఠశాలలో శనివారం వైభవంగా నిర్వహించారు. నేను నీకు రక్ష ... నీవు నాకు రక్ష మనందరం మన దేశానికి, ధర్మానికి రక్ష అంటూ విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు. ఈ సందర్భంగా పరస్పరం మిఠాయిలు తినిపించుకొని రాఖీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం తపోవన్ ప్రిన్సిపల్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు భారతీయ సాంస్కృతి సంప్రదాయాలను, రక్షా బంధన్ ప్రాముఖ్యతను వివరించారు. సోదరుల,సోదరీమణుల ప్రేమ, ఆప్యాయతలకు రక్షా బంధన్ వేడుకలు ఒక ప్రతీకగా నిలుస్తాయన్నారు. విద్యార్థులు ఎంతో ఆనందంగా, ఉల్లాసంగా రాఖీ పర్వదిన వేడుకలు నిర్వహించుకోవడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నిరంజన్ రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రయ్య, నరసింహులు, రవి, శ్రీనివాసులు, ఇగ్బాల్ పాష, తిరుపతయ్య, కురుమూర్తి, అనురాధ, ఉమా, సబిహాబేగం, పావని, భవాని స్వప్న, శిరీష, వనిత, అనిత, కరిష్మా, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

**అనుబంధాలకు ప్రతీక రక్షాబంధన్**

**చిన్న చింతకుంట, ఆగస్టు 9 ప్రభాతవార్త :** అనుబంధాలకు ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ ను శనివారం మండల ప్రజలు సంతోషంగా జరుపుకున్నారు. ప్రతి ఇంట చెల్లెలు అన్నకు, అక్క తమ్మునికి రాఖీలు కట్టి మాకు మీరే రక్ష అంటూ ప్రతిజ్ఞ చేసి ఆడపడుచులతో ఆశీర్వచనాలు అన్నదమ్ములు తీసుకున్నారు.ప్రతి ఇంట ఆడపడుచు రావడంతో ఆ ఇల్లు సంతోషంగా రక్షాబంధన్ జరుపుకున్నారు.గ్రామాలలో రాఖీ పండుగ వాతావరణం సంతరించుకుంది.రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి ఆలయానికి భక్తులు తరలి వచ్చారు. శ్రీ కురుమూర్తి స్వామి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ముక్కెర వంశపు వంశీయులైన రాజా రాంభూపాల్ కుటుంబ సభ్యులు శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు వారిని స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఘనంగా రక్షాబంధన్ వేడుకలు**

**నారాయణపేట ఆగస్టు 9 ప్రభాతవార్త :** నారాయణ పేట పట్టణ కేంద్రంలో రక్షాబంధన్ ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డికి వారి చెల్లి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఖీ పండుగ అంటే రక్షాబంధన్, ప్రేమ, నమ్మకం మరియు రక్షణ బంధాన్ని ప్రతిబింబించే పవిత్ర పండుగ సోదర సోదరీమణుల మధ్య సన్నిహిత సంబంధం మరింత బలపడాలి, పరస్పర విశ్వాసం, ప్రేమ పెరగాలి. ప్రతి ఒక్కరి జీవితంలో సంబంధాల బంధం మరింత బలపడాలి సంబంధాల విలువ పెరగాలి, ప్రేమ, గౌరవం వర్ధిల్లాలి అన్నా చెల్లి అక్క తమ్ముడు అందరూ కలిసికట్టుగా నిర్వహించుకునే పండుగని తెలియజేశారు.

**పోలీస్ స్టేషన్లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు..**

**ఆత్మకూర్ ఆగస్టు 9, ప్రభాతవార్త;** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో రాఖీ పండుగను పురస్కరించుకొని రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆత్మకూరు ఎస్సై 2 హిమబిందు మరియు మహిళా పోలీసులు ఆత్మకూరు సిఐ శివకుమార్ ఎస్సై నరేందర్ పోలీసు సిబ్బందికి తదితరులకు రాఖీలు కట్టి పరస్పరస్ స్నేహ భావాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా సిఐ శివకుమార్ మాట్లాడుతూ జాతీయ పండుగ భావించే రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని అన్నాచెల్లెళ్ల ప్రేమకు గుర్తుగా రాఖీ పండుగ జరుపుకోవడం శుభసూచకమని ప్రతి ఒక్కరు స్నేహభావంతో నడుచుకునే విధంగా రాఖీ పండుగ తోడ్పాటు అందిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


రక్షాబంధన్ వేడుకల్లో విద్యార్థులు


తన సోదరి గీతతో రాఖీ కట్టించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి


ఉప్పునుంతలలో సోదరునికి రాఖీ కడుతున్న సోదరి


అక్క తమ్మునికి రాఖీ కడుతున్న దృశ్యం


బహ్మకుమారీస్ ఈశ్వరీయ ప్రతినిధులు,సిస్టర్స్‌తో రాఖీ కట్టించుకుంటున్న ఎమ్మెల్యే జీఎంఆర్


మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి రాఖీ కడుతున్న కౌన్సిలర్ కావలి శ్రీశైలమ్మ


లింగాల మండలంలో రాఖీ పండగ వేడుక దృశ్యం


స్వామివారిని దర్శించుకుంటున్న ముక్కెర వంశీయులు, భక్తులు


సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డికి వారి చెల్లి రాఖీ కడుతున్న దృశ్యం


ఆత్మకూర్ సిఐ శివకుమార్కు రాఖీ కడుతున్న ఎస్సై హిమబిందు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కొత్తమొల్గర చెరువును పరిశీలించిన ఎస్సై చంద్రశేఖర్**



చెరువును పరిశీలిస్తున్న ఎస్సై చంద్రశేఖర్

**భూత్పూర్, ఆగస్టు 9,ప్రభాతవార్త;** గత రెండు రోజుల నుంచి భూత్పూర్ మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో భూత్పూర్ ఎస్సై చంద్ర శేఖర్ మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ పరిస్థితులను పర్యవేక్షించారు. గ్రామాల్లో చెరువులు అలుగు పారుతున్న సమయంలో చేపల పేరిట అలుగుల వద్దకు వెళ్లి ఇబ్బందులు పడవద్దని ప్రజలకు సూచించారు. గడిచిన 24 గంటల్లో భూత్పూర్ మండలంలోని కొత్తమొల్గర లో అత్యధికంగా 55మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో కొత్తమొల్గర గ్రామంలోని చెరువులు అలుగులు పారుతున్న వద్ద పరిస్థితిని ఎస్సై పరిశీలించారు. పాడుబడ్డ ఇల్లులో ఎవరు ఉండవద్దని ప్రత్యామ్నాయ ఏర్పాటు చూసుకోవాలని లేని పక్షంలో పోలీస్ వారిని నేరుగా సంప్రదించాలి అని ఎస్సై సూచించారు.

## అనుబంధానికి.. అనురాగానికి ప్రతీక రక్షాబంధన్



తన సోదరీమణులతో రాఖీ పండుగ జరుపుకున్న మాజీ ఎంపిపి నర్సింలు

**రాజాపూర్,ఆగస్టు 9 ప్రభాతవార్త :** అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి.. అక్కా తమ్ముళ్ల అనురాగానికి ప్రతీక ఈ రక్షా బంధన్ అని మాజీ ఎంపీ పీ అన్మగల్ల నర్సింలు అన్నారు. శనివారం రాఖీ పౌర్ణమి పర్వదినా న్ని పురస్కరించుకొని తన అక్కాచె ల్లెళ్లతో కలిసి సంతోషంగా రాఖీ పర్వదిన వేడుకలను జరుపుకున్న ట్లు ఆయన తెలిపారు. రాఖీ పౌర్ణ మి పండుగ అన్న క్షేమాన్ని కోరు తూ.. చెల్లెలికి ఏ కష్టం వచ్చినా అండగా ఉండి భరోసా ఇవ్వాలనే తపన పడే ఆరాటమే ఈ రాఖీ పౌర్ణమి ప్రత్యేకత అన్నారు. చెల్లెలు అన్నకు రాఖీ కట్టి అన్నతో దీవెనలు తీసుకోవడం అక్కలు తమ్ముడికి రాఖీ కట్టి తమ్ముడిని ఆశీర్వదించడం ఈ పండుగ ఉద్దేశ్యం అన్నారు. ప్రతి ఏటా అక్కాచెల్లెళ్లతో కలిసి ఆనందోత్సవాల మధ్య రాఖీ పౌర్ణమి వేడుకలను జరుపుకుంటున్నట్లు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నర్సింలు పేర్కొన్నారు.

## మా దగ్గర విత్తనాలు కొంటేనే ఎరువులు ఇస్తాం

**రైతులకు చుక్కలు చూపిస్తున్న ఫర్టిలైజర్ షాపులు**

**నవాబుపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త :** రైతులు పంట వేసే మొదటి స్థాయి నుంచి మా షాపులో విత్తనాలు కొనుగోలు చేస్తేనే మేము ఎరువులు ఇస్తామని లేదంటే ఎలాంటి మందులు ఇవ్వమని కొందరు ఫర్టిలైజర్స్ షాపుల యజమానులు కొందరు ఇష్టారాజ్యంగా రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారు. నవాబుపేట మండల కేంద్రంలోని కొన్ని ఫర్టిలైజర్ షాపుల యజమానులు శనివారం దాదాపు మూడు నాలుగు షాపులలో తిరిగిన అతనికి ఎరువులు ఇవ్వలేదని మా దగ్గర తీసుకోలేదుగా, మొదటి నుండి తీసుకున్న దగ్గరే వెళ్లి తీసుకొమ్మని అన్నారని వాపోతున్నారు. రైతు ఏ షాప్‌కి వెళ్లిన వారికి కావలసిన పంట ఎరువులను, చీడ, పీడల నివారణ మందులను వెంటనే ఇవ్వాలని ఏ రైతుకు కూడా ఇవ్వను అని చెప్పడానికి వీల్లేదని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

**ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం...**

ఇలా ఫర్టిలైజర్ యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంటే రైతులకు ప్రభుత్వం పైన వ్యతిరేకత ఏర్పడుతుందని ఫర్టిలైజర్ షాపులన్నీ కుమ్మక్కయి రైతులను ఇబ్బంది పెట్టి ప్రభుత్వం మీద బురదజల్లే విధంగా రైతులకు తప్పుడు సమాచారం వెళ్లే విధంగా ఫర్టిలైజర్ షాపుల యజమానులు ప్రవర్తిస్తున్నారని అజిలాపూర్ తాండ మాజీ ఎంపిటిసి అంబదాస్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.అయితే ఈ కీలక సమయంలో అర్హత లేని వ్యక్తులు నిర్వహిస్తున్న ఫర్టిలైజర్ షాపులు, సరైన నిఘా కొరవడటంతో వీరు రైతులకు సరైన సలహాలు ఇవ్వకపోవడం, అధిక ధరలు రైతుల దగ్గర వసూలు చేస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారు. పంటలకు అవసరమైన ఎరువులకు బదులుగా నాసిరకం లేదా అధిక ధరలకు ఎరువులను అంటగట్టడం వంటివి చేస్తున్నారనే వాదనలు కూడా ఉన్నాయి. కొన్ని షాపుల్లో అయితే ఉత్పత్తిదారుల వివరాలు,కూర్పు,గడువు తేదీ వంటి కీలక సమాచారం ఉండదు. దీనివల్ల రైతులు మోసపోయే ప్రమాదం ఎక్కువగా ఉందని అన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం




మాట్లాడుతున్న జనార్ధన్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు9,ప్రభాతవార్త:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన బాలుర వసతి గృహం, బోయపల్లి రోడ్, మహబూబ్ నగర్ లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.జనార్దన్ తెలిపారు. జిల్లాకు చెందిన అన్ని ఆదివాసీ నాయకులు, మేధావులు, యువతి యువకులు , ఉద్యోగులు, రాజకీయ నాయకులు కార్యక్రమంలోపాల్గొని ప్రపంచ ఆదివాసీ దినోత్సవ ప్రత్యేకతను వివరించారు. కార్యక్రమంలో ఆర్. చిన్యా నాయక్, ఎటిడిఒ, మహబూబ్ నగర్, హెచ్‌డబ్ల్యూవోలు, సభియా సుల్తానా, గణేశ్వర్, గోపాల్ మరియు అర్చన, వసతి గృహ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన సిబ్బందికి సన్మానం



పోలీస్ సిబ్బందిని సన్మానిస్తున్న గ్రామస్తులు

**బిజినేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త :** అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించి తమ సహృద యతను చాటిన పోలీస్, పంచా యితీ సిబ్బందికి శనివారం సన్మానం నిర్వహించారు. ఎస్ఐ కే శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది జితేం దర్, నర్సింహులు గ్రామ పంచా యతీ కార్మికులు చెన్నయ్య, కృష్ణ య్యలను అభినందించి పూలమా లలు శాలువాలతో సన్మానించారు. రోడ్డు సెఫ్టి ఆర్గనైజేషన్ సభ్యులు ఎద్దుల వెంకటేష్ మంగి విల్సన్ శ్రీనివాస్ రెడ్డి కుంభ మల్లేష్ గౌడ్ రాగి నర్సింహా రెడ్డి గున్న వెంకట్ రెడ్డి హెల్మెట్ బహుమతిగా అందించి అభినందించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రజల కోసం పోలీసులు చేస్తున్న సేవలు మరువలేనివని, జితేందర్ గారి సేవా మనసు అందరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చెరువులను తలపిస్తున్న రహదారులు..

**గద్వాల టౌన్ ,ఆగస్టు 9, ప్రభాతవార్త:** గద్వాలలో వర్షం కురవడంతో ప్రధాన రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ప్రధాన రహదారి రాజీవ్ మార్గ్ అంతా జలమయంగా మారింది. అదేవిధంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, వై ఎస్ చౌరస్తా, పాతబస్టాండ్ తదితర ప్రాంతాల రహదారులు జలమయం అయ్యాయి. దీంతో రహదారిపై వెళ్ళే వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. చిన్నపాటి వర్షాలకు రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నాయనీ, వర్షం నీరు రోడ్ల పై నిల్వ కుండా చర్యలు తీసుకోవడంలో పాలకులు విఫలం అయ్యారని పట్టణ ప్రజలు విమర్శలు చేస్తున్నారు. వరద నీటిని మళ్లించడంలో మున్సిపల్ అధికారులు, పట్టణ పాలకులు పట్టించుకోవ డం లేదని పలువురు మండిపడుతున్నారు. రోడ్ పై వెళ్ళే వాహనాల టైర్లు సగం వరకు మునిగేం తగా నీళ్ళు రహదారిపై ప్రవహించడంతో వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడూ వర్షాలు కురిసిన రహదారి పై అవస్తలు తప్పడం లేదని, అవసరాలు వున్న బయటికి రాలేని పరిస్థితి నెలకొంటుందని వాపోతున్నారు. ప్రభుత్వాలు మరిని, పాలకులు మారిన గద్వాల పట్టణ రోడ్ల పరిస్థితి మారడం లేదని, ప్రజల సంక్షేమం పట్టించుకునే పాలకులే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు , పాలకులు రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకుని రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



రోడ్లపై నిలిచిన వర్షపు నీరు

# సోలార్ ఉత్పత్తులు పెంచాలి

**జీపీ నుంచి సెక్రెటేరియట్ వరకు..**

**అన్ని కార్యాలయాల్లో సౌర విద్యుత్ ఉత్పత్తులు చేయాలి**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 9,ప్రభాతవార్త :** సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇట్టి సమీక్ష లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫారూఖీ, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ,అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాదు నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టర్ కార్యాలయాల్లో మంచి డిజైన్లు ఉంటే ఆయా కలెక్టర్లు హైదరాబాద్ కు పంపవచ్చని డిప్యూటీ సీఎం సూచించారు. గ్రామపంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రెటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నామని, అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీ భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ఓఎఫ్ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిందని, ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం కలెక్టర్లకు వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించామని, ఈ నెలలోనే 16, 17 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, కలెక్టర్లు ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా వారంలోగా వివరాలు పంపాలని, ఈ విషయాల్లో ఎలాంటి సందేహాలు ఉన్న విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, ఎన్పిడిసిఎల్ సీఎండీలు, రెడ్కో విసి ఎండి ని సంప్రదించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లను ఆదేశించారు. ఈ సమీక్ష లో అర్ బి ఈ ఈ దేశ్యా నాయక్, రెడ్కో ఉమ్మడి జిల్లా మేనేజర్ మనోహర్ రెడ్డి,విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

# రాఖీ రద్దీ..

- పట్టణాల నుంచి పల్లెలకు..
- వేలాదిగా తరలివస్తున్న ప్రజలు..
- రెండు రోజుల సెలవు దినం కావడంతో సొంతూళ్ళకు..
- ఉమ్మడి జిల్లాకు 180 స్పెషల్ బస్సులు



జడ్చర్ల బస్టాండ్‌లో ప్రయాణీకుల రద్దీ



**మహబూబ్‌గర్ బ్యూరో, ఆగస్టు 9 ప్రభాతవార్త:** రెండు రోజుల సెలవు దినం.. అందులోనూ రాఖీ పండుగ.. ఇంకేముంది సొంతూర్లకు వెళ్లడానికి ఇంతకన్నా మంచి అవకాశం దొరుకుతుందా.. అంతా అదే అనుకున్నారు..ప్రజలంతా పట్టణాలనుంచి పల్లె బాట పట్టడంతో పట్టణాలన్నీ రద్దీగా మారాయి. బస్టాండ్లు కిక్కిరిసిపోయాయి. ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినా కూడా రద్దీ తగ్గలేదు. రక్షాబంధన్ పండుగ సందర్భంగా జనాలంతా సొంతూళ్లకు ప్రయాణం సాగించారు. హైదరాబాదు లాంటి పట్టణాల నుంచి సొంత గ్రామాలకు చేరుకోవడానికి సహజంగానే ప్రజలు ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తారు. ఈ క్రమంలో ఆర్టీసీ పై రద్దీ ప్రభావం పడింది. ప్రయాణికులకు అనుగుణంగా ప్రత్యేక బస్సులను కేటాయించినప్పటికీ ఇబ్బందులు తప్పలేదు. దీనికి తోడు ట్రాఫిక్కు ఏర్పడడంతో గంటలపాటు రోడ్లపైనే వేచి ఉండాల్సిన పరిస్థితిలో ఏర్పడ్డాయి. ఉమ్మడి మహబూబ్నగర్లోని 10 డిపోలకు సంబంధించి సుమారు 180 ప్రత్యేక బస్సులను నియమించినట్లు ఆర్ఎం సంతోష్ కుమార్ తెలిపారు. అయితే రాఖీ పండుగ సందర్భంగా ప్రత్యేక బస్సులు అవసరం ఉంటాయని ముందే గ్రహించిన అధికారులు 126 బస్సులను కేటాయించారు. అధికారుల అంచనాలకు మించి రద్దీ ఎక్కువ కావడంతో బస్సుల సంఖ్యను 180 కి పెంచినట్లు తెలిపారు. సుమారు 20 అధికంగా ప్రయాణికులు ఆర్టీసీ బస్సులను ఆశ్రయించినట్లు అధికారులు చెబుతున్నారు. రోజు వారి ప్రయాణికుల సంఖ్యకు మించి 11 వేలకు పైగా అదనంగా ప్రయాణికులు ఒక శనివారం రోజే ఉమ్మడి జిల్లాలో ప్రయాణించి తమ గమ్యస్థానాలను చేరుకున్నారు. సహజంగా ప్రతిరోజు 50 నుంచి 55 వేల మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తుంటారు. శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా 60 నుంచి 65వేలకు పైగా ప్రయాణికులు ఆర్టీసీ బస్సును ఆశ్రయించారు. ఇదే అదునుగా భావించిన ఆర్టీసీ అధికారులు బస్సు చార్జీలను అమాంతం పెంచేశారు.

**ఇబ్బందులున్నా సేవలందించాం..**



ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ అన్నీ అధిగమించి ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాం. మా అంచనాలకు మించి రద్దీ పెరగడంతో 1080 ప్రత్యేక ఆర్టీసీ బస్సులను హైదరాబాద్ లాంటి ప్రాంతాల నుంచి తీసుకుందాం. రేపు ఎల్లుండి ఉదయం వరకు రిటర్న్ ట్రాఫిక్కు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. మరికొన్ని బస్సులు అవసరం ఉన్న సిటీ సర్వీసులను వాడుకుంటాం..

**– సంతోష్‌కుమార్, ఆర్టీసీ ఆర్ఎం, మహబూబ్‌నగర్**

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



వెల్దండలో యువజన కాంగ్రెస్ అవిర్భావ వేడుకలు

**కల్వకుర్తి, ఆగస్టు 9 ప్రభాతవార్త:**కల్వకుర్తి మండల కేంద్రంలోని ఇందిరానగర్ కమాన్ వద్ద ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం వద్ద యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కల్వకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీస బాల్‌రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బీస బాల్ రాజు మాట్లాడుతూ నాయకులుగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ ఒక మంచి వేధిక అని అన్నారు. అదేవిధంగా కల్వకుర్తి మండలం, పట్టణంలో మన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అండతో నా వంతు బాధ్యతగా యువజన కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి క్షణం కృషి చేస్తున్నానని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు మన ప్రభుత్వం చేస్తున్న ప్రతి పథకాన్ని, మన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్తామని,కల్వకుర్తి మండలంలోనీ అన్ని గ్రామాలకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి గడప గడపకు తిరిగి ప్రచారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి, కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, నాయకులు పుస్తకాల రాహుల్, నాని యాదవ్, అనిల్ గౌడ్, విజయభాస్కర్,రవి,సైదులు,ఆరిఫ్,పాండురంగారెడ్డి, ఆంజనేయులు, దున్న భాస్కర్, బండి సుదర్శన్, వెంకటేష్, మాలిక్, ప్రేమ్ కుమార్, వెంకట్‌రెడ్డి, మధుకాంత్, జంగయ్య తదితరులు ఉన్నారు.

**వెల్దండలో...** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మట్ట భరత్ గౌడ్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భరత్ గౌడ్ మాట్లాడుతూ యువత రాజకీయాలలోకి వచ్చి ప్రజాసేవకు అంకితం కావాలని, రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు, మన ప్రభుత్వం చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేసే దిశగా ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, రషీద్, కొయ్యల పుల్లయ్య, అంజయ్య, రమేష్, చంద్రశేఖర్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు దళపతి, నారాయణ, శంకర్‌నాయక్, గుద్దటి కిష్టాలు, మహేష్, సమీర్ బాబా, ఒలియోద్దీన్, రమేష్, తదితరులు ఉన్నారు.



మక్తల్ పట్టణంలోని మంత్రికి తన నివాసంలో అక్క చెల్లెళ్లు రాఖీ కట్టి సోదరుడు వాకిటి శ్రీహరిని ఆశీర్వదించారు.

*మక్తల్ టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త*

## చెరువుకు మరమ్మత్తు పనులు చేపట్టిన అధికారులు



చెరువుకు మరమ్మతులు చేపడుతున్న అధికారులు

**నర్వ, ఆగస్టు9 ప్రభాతవార్త:** శుక్రవారం కురిసిన భారీ వర్షానికి నర్వ మండల పరిధిలోని సీపుర్ గ్రామ చెరువు నిండు కుండలా మారింది.నీళ్ల నిండి మత్తడి పారెందుకు వీలు లేకపోవడంతో గ్రామస్తులు భయం గుపప్పిట్లో ఉన్నారు. దీంతో గతంలో తెగిపోయిన విధంగానే చెరువు మళ్లీ తెగుతుందేమోననే భయంతో సీపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్ దృష్టికి తీసుకెళ్లగా చెన్నయ్య సాగర్ విషయాన్ని మంత్రి వాకిటి శ్రీహరికి వివరించడంతో మంత్రి తక్షణమే మరమ్మత్తు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ జిల్లా అధికారులైన డిఈ నయిముద్దీన్,ఏఈ సయ్యదుద్దీన్, స్థానిక తాసిల్దార్ మల్లారెడ్డి లు తక్షణమే గ్రామానికి చేరుకొని అక్కడ ఉన్న సమస్యను పరిశీలించారు. అధికారులు వరద ఉధృతి అనేది ఎక్కడి నుండి ఈ చెరువులోకి చేరుతుందని పరిశీలించి చెరువు కట్టను మొత్తం మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. వస్తున్న వరద నీరు అలుగులో ప్రవహించే అవకాశం లేనందున దానికి సమాంతరంగా గతంలో ఉన్న కాలువనే మట్టి ఇతర చెట్లను తొలగించి ఈ చెరువులో చేరుతున్నటువంటి వరద నీరును ఆ కాలువ ద్వారా పంపేందుకు జెసిబిని ఏర్పాటు చేసి పనులు చేపట్టారు. దీనితో అక్కడున్నటువంటి రైతులు ముందర ఉండి పనులు చేయించుకుంటున్నారు. ఈ విధంగా పనులను తక్షణమే చేయడానికి ఆదేశించిన గౌరవ మంత్రి వాకిటి శ్రీహరి,కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్‌లకు రైతులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్వ మండల వైస్ ప్రెసిడెంట్ శరణప్ప,మండల నాయకులు జగదీశ్ రెడ్డి, నర్వ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, పి.అశోక్ గౌడ్, మండల కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి యం.నరేష్, నాగిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఏ చంద్రశేఖర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, కురుమూర్తి, ఉమర్ ఖాన్, గట్టు రాములు గౌడ్, రాజసాబ్, శ్రీనివాస్‌రెడ్డి, ఎండి సాబ్దాన్, రాజశేఖర్ గౌడ్, చిన్న మున్యపు రెడ్డి, బాల్ రెడ్డి, ఆంజనేయులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## వార్డులో పర్యటించిన మాజీ చైర్‌పర్సన్ లక్ష్మీ

**జడ్చర్ల, ఆగస్టు9,ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ మున్సిపాలిటీలోని 8వ వార్డులో శనివారం పర్యటించారు. అండర్ డ్రైన్ ను పరిశీలించి వార్డు సభ్యులతో కలిసి డ్రైన్ మరమ్మతుల గురుంచి మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డితో మాట్లాడారు. మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ బాసిత్,వార్డు సభ్యులు భారత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ

**రాజాపూర్, ఆగస్టు 9 ప్రభాతవార్త :** యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రాజాపూర్ మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో యువజన కాంగ్రెస్ రాజాపూర్ మండల అధ్యక్షులు గణేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటకొండలో వైభవంగా పల్లకి సేవ

**నారాయణ పేట, ఆగస్టు 9 ప్రభాతవార్త :** నారాయణపేట మండల పరిధిలోని కోట కొండ గ్రామంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి పల్లకి సేవను గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. కార్యక్రమంలో పద్మశాలీలు పాల్గొన్నారు.

## నేడు మండలంలో విద్యుత్ అంతరాయం

**వెల్దండ, ఆగస్టు 9 ప్రభాతవార్త:** కల్వకుర్తి 132/33 కెవి ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఇన్‌చార్జి ఏఈ వెంకటేష్ తెలిపారు. మండలంలోని బొల్లంపల్లి, భైరాపుర్, రాచూరు, కుప్పగండ్ల గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.